సర్‌పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి

నేతలకు రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్ : 'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని నేతలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, ఆల్ సెల్స్ కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం 2లో

TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

ఆదివారం, అక్టోబర్ 11, 2026 | సంపుటి - 21 | సంచిక 03 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్న ప్రతిపక్షాలు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ఉంగుటూరు : 'ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయి. రాజ్యాంగబద్ధ సంస్థను రాజకీయాలతో ముడిపెట్టి వీధుల్లోకి లాగుతూ దేశప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయి' అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం, ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన తాజా రాజకీయ పరిణామాలు, విపక్షాలు చేస్తున్న నిరసన ప్రదర్శనలపై తనదైన శైలిలో స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన ప్రదర్శనలు 2లో

పట్టణాల్లో బిసిల జనాభా పెరిగింది

అమరావతి : పట్టణాల్లో బిసిల జనాభా శాతం గణనీయంగా పెరిగిందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టి రామారావు హయాంలో బిసిలకు 24 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేశారు. బిసిల జనాభా పెరుగుదల, రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్లపై తగిన నిర్ణయాలు తీసుకోలేక పోయాయని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని, నవంబర్ 15వ తేదీ నాటికి స్థానిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

సీఈసీ రాజీనామా డిమాండ్

మరింత ఉధృతం

సోమవారం భారీ నిరసనకు సిద్ధమైన ఇండియా బ్లాక్

న్యూఢిల్లీ : ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ కూటమి నేతలు ఇప్పటికే ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఆందోళనను మరింత ఉధృతం చేసేందుకు కూటమి సిద్ధమైంది. అక్టోబర్ 12, సోమవారం ఢిల్లీలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టాలని ఇండియా కూటమి నిర్ణయించింది. సర్ ప్రక్రియను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ అంశాలపై మరింత ఒత్తిడి పెంచేందుకు సోమవారం భారీ నిరసన కార్యక్రమానికి ఇండియా బ్లాక్ సిద్ధమైంది. ఈ అంశాలపై శుక్రవారం రాత్రి ఇండియా బ్లాక్ నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి మెమొరాండం సమర్పించారు. 2లో

ఎంఎస్ఎంఈల కోసం

'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

సమస్యల పరిష్కారానికి నెలకోసారి "ఎంఎస్ఎంఈ గ్రీవెన్స్ డే"

నగరంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు

"ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్"లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా "మేడ్ ఇన్ తెలంగాణ" బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో శనివారం నిర్వహించిన "ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2లో

8 యుద్ధాలు ఆపాను.. ఇజ్రాయెలీలను కాపాడాను

నోబెల్ రాకపోవడంపై ట్రంప్ అసహనం..

ఇంటర్నెట్ డెస్క్: నోబెల్ శాంతి బహుమతి తనకు రాకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇజ్రాయెల్ బందీల విడుదలకు కృషి చేశానని, ఇరాన్ అణ్వాయుధాన్ని పొందకుండా అడ్డుకున్నానని పేర్కొన్నారు. అలాంటి తనకు ఈ పురస్కారం ఎందుకు లభించలేదని ప్రశ్నించారు. 2లో

క్రీడల ప్రోత్సాహానికి

ప్రత్యేక ప్రాధాన్యం

ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కొరియా తరహాలో క్రీడాకారులను తీర్చిదిద్దే దిశగా అడుగులు

ఐజీపీఎల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : తెలంగాణలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, ప్రోత్సాహకాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తుచేశారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఎన్‌డీటీవీ, ఏఎం గ్రీన్, ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (ఐజీపీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్స్‌లో నిర్వహించిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి తరువాయి 2లో

పట్టభద్రుల మద్దతు కూడగట్టండి

కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

ఖమ్మం : జిల్లాలో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 2లో

ఎల్‌నినో ముప్పుపై సీఎం సమీక్ష

కోవిడ్ తరహాలో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ

వచ్చే జూన్ వరకు స్పష్టమైన యాక్షన్ ప్లాన్!

హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో భవిష్యత్తులో తలెత్తే వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శనివారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో రాబోయే సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఇప్పటి నుంచి వచ్చే ఏడాది జూన్ వరకు తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరా విషయంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

తరువాయి 2లో

సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి

ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించిందని వెల్లడించారు. బోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖండించారు. వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ప్రచారాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల ప్రజాస్వామ్యానికి చేకూరే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్ రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కె.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖదేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పుపై సీఎం సమీక్ష

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ సమస్యలు తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ, మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం సవాలుగా మారవచ్చని తెలిపారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలను భాగస్వాములను చేయాలి.. కోవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొన్న తరహాలో ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎల్‌నినో ప్రభావం, నీటి పొదుపు, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సినిమా, మీడియా, కళాజాతలు సహా వివిధ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చుక్క నీరు వృథా కావొద్దు.. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రతరం కాకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల మద్దతు కూడగట్టండి

త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీపడటం లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను రూ.9 వేల కోట్లతో చెల్లించామని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలు.. ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పట్టభద్రులకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్ బాబా, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

బ్యాలెట్‌తో ఎన్నికలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా కీలక ప్రకటన చేశారు. విజయవాడ వేదికగా పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను స్పష్టం చేశారు. ఈ దఫా స్థానిక సమరాన్ని బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించనున్నట్లు పునేతా అధికారికంగా వెల్లడించారు. బ్యాలెట్ బాక్సుల లభ్యత, ముద్రణ, భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశామని, ఎన్నికల నిర్వహణకు కమిషన్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎస్ఈసీ ప్రకటన చేశారు. 2026 ఫిబ్రవరి నాటికి సిద్ధమయిన తుది ఓటర్ల జాబితానే ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు పునేతా ప్రకటించారు. అర్హులైన కొత్త ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించేలా, డూప్లికేట్ ఎంట్రీలు లేకుండా పకడ్బందీగా ఈ లిస్టులను రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాల పునర్విభజన ప్రక్రియను ఎటువంటి తప్పిదాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు, ఇతర అంశాలపై సుప్రీంకోర్టులో నడుస్తున్న న్యాయపరమైన ప్రక్రియను కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎస్ఈసీ తెలిపారు. సుప్రీంకోర్టు నుంచి తుది తీర్పు , స్పష్టమైన ఆదేశాలు వెలువడిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా బలగాల మోహరింపును దృష్టిలో ఉంచుకుని స్థానిక పోరును ఏకకాలంలో కాకుండా విడతల వారీగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల దశలను పక్కా ప్రణాళికతో చేపట్టేలా కసరత్తు చేస్తున్నామన్నారు.ఉన్నతాధికారుల సమీక్షలో ఎన్నికల ఏర్పాట్లు, నిధుల సమీకరణ, సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అధికార యంత్రాంగం నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రక్రియ చట్టబద్ధంగా సాగేలా గట్టి నిఘా ఉంచాలని పునేతా స్పష్టం చేశారు. న్యాయస్థానం వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడమే తరువాయి.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించడంతో వచ్చే రెండు, మూడు నెలలు స్థానిక ఎన్నికల హంగామా కనిపించనుంది.

క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రాధాన్యం

ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించారని తెలిపారు. మెస్సీ ఫుట్‌బాల్ ఆడటంతో పాటు, హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రకటన కూడా వెలువడిందని పేర్కొన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడా రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్రీడలు, ఇతర సంబంధిత కార్యకలాపాల పురోగతిపై సమీక్ష నిర్వహించారని చెప్పారు. దక్షిణ కొరియా వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాలు క్రీడల్లో వందలాది పతకాలు సాధిస్తున్న తీరును పరిశీలించాలని ఈ సందర్భంగా సూచించారని తెలిపారు. ఒకే విశ్వవిద్యాలయం వంద పతకాలు సాధించడం వెనుక ఉన్న శిక్షణా విధానాలు, క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా దక్షిణ కొరియాలోని సంబంధిత విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వైస్ ఛాన్సలర్‌తోపాటు క్రీడా అధికారులతో చర్చలు జరిపారని వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించేందుకు ఆ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవాలని కోరినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి శిక్షణా విధానాలను అధ్యయనం చేసి, వాటిని రాష్ట్రంలో అమలు చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గోల్ఫ్ క్రీడ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, గోల్కొండ కోట వంటి చారిత్రక ప్రాంతానికి సమీపంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ నగరానికి మరింత ప్రాచుర్యం తీసుకువస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కొనసాగుతున్న గోల్ఫ్ కోర్స్‌ను క్రీడలు, పర్యాటక రంగాల అభివృద్ధికి ఉపయోగపడే ముఖ్యమైన ప్రాజెక్టుగా అభివర్ణించారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర క్రీడా వేదికలకు అవసరమైన సహకారాన్ని భవిష్యత్తులోనూ అందిస్తామని భరోసా ఇచ్చారు. విజేతలకు అభినందనలు ఐజీపీఎల్ టోర్నమెంట్‌లో పతకాలు, విజయాలు సాధించిన క్రీడాకారులను భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, తమ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్‌డీటీవీ ప్రతినిధులు, తన మిత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఫహీమ్ ఖురేషి, భాస్కర్ రెడ్డి, ప్రత్యేకంగా ఆహ్వానించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు రావడానికి ఐదు నుంచి ఐదున్నర గంటల సమయం పడుతుందని, అయినప్పటికీ ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి తన ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని వచ్చానని చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు

8 యుద్ధాలు ఆపాను.. ఇజ్రాయెలీలను కాపాడాను

తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. తాను ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, మరో రెండు సంఘర్షణలకు ముగింపు పలికేందుకు ప్రయత్నిస్తున్నానని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు చెందిన బందీలందరినీ తిరిగి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించానని, మరణించిన 28 మంది బందీల అవశేషాలను కూడా తిరిగి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. వెనెజువెలాకు సంబంధించిన సైనిక పరిణామాల్లోనూ తన విజయాలను ప్రస్తావించారు. ఇన్ని విజయాలు సాధించినప్పటికీ తనకు లేదా అమెరికాకు నోబెల్ శాంతి బహుమతి లభించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికాకు చెందిన న్యాయవాది, మాజీ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ఉన్నత కమిషనర్ నవనేతెమ్ నావి పిళ్లైకి తాజాగా నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు. ఈ నిర్ణయంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నావి పిళ్లై ఎవరో తనకు తెలియదని, ఆమెకు బహుమతి ఇవ్వడం సరికాదని వ్యాఖ్యానించారు.

బేబీ రుక్సానాకు మెరుగైన వైద్యం, ఆమె తల్లికి ఉద్యోగం కల్పిస్తాం

మంత్రి దామోదర

హైదరాబాద్ : గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ (ఎశ్రీఖఅస్త్రుఖు వీఅఅఅరవతీ ఖుఎశీఖుతీ ఞుయిఖుతీంఅఎష్ట్రు) ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు చిన్నారికి పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు. ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో 3 నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు. చిన్నారికి చికిత్స విషయంలో ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితుల వల్లే రుక్సానా తల్లి ఈ కఠిన నిర్ణయం తీసుకుందని ఉషారాణి తెలిపారు. కుటుంబ పరిస్థితులు, సరైన ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాప తల్లి మంత్రి కార్యాలయ అధికారులకు తెలిపారు. భర్త వదిలేసి వెళ్లిపోయాడని, అద్దె ఇంట్లో ఉంటూ, దొరికిన పని చేసుకుంటూ తానే ఇద్దరు ఆడపిల్లలను పోషించుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె కోరగా, ఈ విషయాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్నారి తల్లికి గాంధీ హాస్పిటల్‌లోనే, ఆమె అర్హతకు తగిన ఉద్యోగం కల్పించాలని సూపరింటెండెంట్ ఉషారాణికి సూచించారు. పాపకు గాంధీలోనే పూర్తిస్థాయిలో మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. రుక్సానా తల్లికి వారం రోజుల్లో ఉద్యోగం కల్పిస్తామని ఉషారాణి వెల్లడించారు.

విశ్వసనీయత పునాదులు తవ్వుతారా

ఒక మనిషి శరీరంలో ఏదైనా అవయవం గాయపడితే, ఆ అవయవానికి చికిత్స చేసి నయం చేయడానికి ప్రయత్నిస్తాం తప్ప? దాన్ని నరికి పారేయాలని ఎవరు అనుకోరు. ప్రజాస్వామ్య వ్యవస్థలైనా అంతే!"ప్రజాస్వామ్య వ్యవస్థల్లో లోపాలు, వివాదాలు రావడం సహజం. భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అత్యంత కీలకమైన బాధ్యత నిర్వర్తించే ఎన్నికల సంఘం సైతం ఇందుకు మినహాయింపు ఏమీ కాదు. అయితే, ఏదైనా లోపం కనిపించినంత మాత్రాన , ఎన్నికల నిర్వహణలో అభిప్రాయ భేదాలు తలెత్తినంత మాత్రాన? శతాబ్దాలుగా ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా నిలిచిన ఒక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతనే పునాదులతో సహా తవ్వి తీయాలని చూడటం అత్యంత ప్రమాదకరం. ప్రస్తుతం ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం నుంచి మొదలుకొని, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వరకు ప్రతి చిన్న అంశం రాజకీయ వివాదాలకు ఆజ్యంగా మారుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ , ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టంపై నేడు తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు సూచన మేరకు పార్లమెంట్ ద్వారా ఒక చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. ఆ చట్టంలో సీజేఐ ప్రాతినిధ్యం ఉండేలా చూస్తే వ్యవస్థకు మరింత తటస్థత వచ్చేదన్న మాట వాస్తవమే. కేంద్రం అలా చేయకుండా పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో ఈ చట్టాన్ని ఆమోదించింది.ఇది పార్లమెంట్ చేసిన రాజ్యాంగబద్ధమైన చట్టం. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. విచారణ జరుగుతోంది కూడా. కానీ, చట్టంలోని నియమాలను బూచిగా చూపిస్తూ, కమిషనర్ల మధ్య ఉండే అంతర్గత అభిప్రాయ భేదాలను ఆధారంగా చేసుకుని, కమిషన్ మొత్తాన్నే ప్రధాన రాజకీయం వైపు నెట్టడం సమంజసమా?. ఇక్కడ అసలు విషయమేమిటంటే? ఎన్నికల సంఘం అనేది మ్యాచ్‌ను నిర్వహించి ఫలితాలు ప్రకటించే అంపైర్ లాంటిది మాత్రమే. గ్రౌండ్‌లో ఆడేది రాజకీయ పార్టీలు, తీర్పు ఇచ్చేది ప్రజలు. ఎన్నికల సంఘం అనుకుంటే ఫలితాలను మార్చేస్తుందని అనుకోవడం, పక్షపాతం చూపిస్తుందని చెప్పడం కేవలం అపోహ మాత్రమే. అది అసాధ్యమని విమర్శలు చేసే రాజకీయ పార్టీలకూ లోపల బాగా తెలుసు. కానీ, ప్రస్తుత విపక్షాలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై విమర్శలు గుప్పిస్తూ, ఆయన రాజీనామాను తమ ప్రధాన రాజకీయ ఎజెండాగా మార్చుకున్నాయి. సీఈసీతో రాజీనామా చేయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని మానసికంగా, రాజకీయంగా బలహీనపరిచామని చెప్పుకోవడానికి ఇదొక పొలిటికల్ టార్గెట్ గా మారింది.చరిత్ర తిరగేస్తే, ఎన్నికల సంఘంలో కమిషనర్ల మధ్య వివాదాలు లేదా విభేదాలు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇంట్లో నలుగురు అన్నాదమ్ములు ఉంటే గొడవలు రావడం సహజం? అంతమాత్రాన ఇల్లు కూల్చుకోరు కదా!. 1990ల కాలంలో టి.ఎన్. శేషన్ సింగిల్ మెంబర్ కమిషన్‌ను మల్టీ-మెంబర్ కమిషన్‌గా మార్చినప్పుడు తలెత్తిన ఘర్షణలు, ఆ తర్వాత ఎం.ఎస్. గిల్, జి.వి.జి. కృష్ణమూర్తిల మధ్య నడిచిన సుదీర్ఘ ఆధిపత్య పోరాటం, లేదా 2009లో అప్పటి సీఈసీ ఎన్.గోపాలస్వామి తన తోటి కమిషనర్ నవీన్ చావ్లాపై వేటు వేయాలని రాష్ట్రపతికి సిఫార్సు చేసిన ఘటన? ఇవన్నీ ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలకు నిదర్శనాలు. గతంలో అశోక్ లవాసా కూడా తన విభేదాభిప్రాయాలను రికార్డు చేశారు. ఇవన్నీ వ్యవస్థలోని ప్రజాస్వామ్య స్ఫూర్తిని, అభిప్రాయ స్వేచ్ఛను చూపించే చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ మాత్రమే. అంతర్గత విభేదాలు ఉన్నంత మాత్రాన వారు నిర్వహించిన ఎన్నికలను రద్దు చేయాలని కానీ, కమిషన్ ఉనికినే రద్దు చేయాలని కానీ ఆనాడు ఏ రాజకీయ పార్టీ డిమాండ్ చేయలేదు. కానీ, నేడు విపక్షాలు ఏకంగా ఎన్నికల చెల్లుబాటునే ప్రశ్నించే స్థాయికి వెళ్లాయి. ఇక్కడే అసలు ఓటమి రాజకీయం దాగి ఉందనేది స్పష్టమవుతోంది.ముఖ్యంగా కాంగ్రెస్ సహా కొన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ వరుస ఓటములకు ప్రజల తీర్పు కారణం కాదు, ఎన్నికల సంఘం , ఈవీఎంల మేనేజ్‌మెంట్‌యే కారణం అని ప్రజల మెదడుల్లోకి ఎక్కించాలని చూస్తున్నాయి. ఇది తీవ్రమైన ముప్పు. ఎలక్షన్ కమిషన్‌లో ఎవరున్నా, సీఈసీగా ఏ అధికారి కూర్చున్నా? క్షేత్రస్థాయిలో ప్రజలు ఓటు వేయకపోతే ఏ పార్టీ కూడా గెలవలేదు. ప్రజల్లో మద్దతు కోల్పోయినప్పుడు, తమ విధానాల్లోని లోపాలను సరిదిద్దుకోవడానికి బదులుగా రాజ్యాంగ వ్యవస్థలపై బురద జల్లడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల ప్రజలకు ఉండే నమ్మకం సడలిపోతుంది. దేశంలో ఒకప్పుడు ఈవీఎంల వ్యవస్థను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కాలం చెల్లిన వాదనలను ముందుకు తెస్తూ మళ్లీ బ్యాలెట్ పేపర్ల విధానమే కావాలని తీర్మానించడం విడ్డూరంగా ఉంది. అంతేకాకుండా, ఎన్నికల ప్రక్రియకు ముందు పారదర్శకత కోసం చేపట్టే ఓటర్ జాబితా సవరణలను వ్యతిరేకించడం ద్వారా ఆ పార్టీ నిజస్వరూపం బయటపడుతోంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే సంస్కరణలను స్వాగతించాల్సింది పోయి, వాటిని అడ్డుకోవాలని చూడటం ఆ పార్టీ రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. ఎన్నికల సంఘంలో లోపాలు ఉంటే, పారదర్శకత లోపిస్తే, నియామక ప్రక్రియలో అధికార పక్షం ఆధిపత్యం పెరిగితే? దానిపై ఖచ్చితంగా పోరాడాలి. న్యాయస్థానాల ద్వారా, పార్లమెంట్ చర్చల ద్వారా ఎన్నికల సంస్కరణల కోసం ఒత్తిడి తేవాలి. కానీ, తమ రాజకీయం కోసం, స్వల్పకాలిక ప్రయోజనాల కోసం, వరుస ఓటములను కప్పిపుచ్చుకోవడానికి వ్యవస్థల విశ్వసనీయతనే తెగనరకడం రాజకీయం అనిపించుకోదు. అది కేవలం చేతకానితనం మాత్రమే అవుతుంది. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకుని, వారి మెప్పు పొంది గెలవడానికి ప్రయత్నించాలి. తమ వైఫల్యాలను ఎన్నికల సంఘంపైకి తోసేసి చేతులు దులుపుకునే సంస్కృతికి ఇప్పటికైనా స్వస్తి పలకాలి. వ్యవస్థల లోపాలను సరిదిద్దే దిశగా సాగే పోరాటమే ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుంది తప్ప, వ్యవస్థలను నాశనం చేసే ధోరణి దేశానికే చేటు చేస్తుంది!. దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష కూటమి పార్టీలు అదే చేస్తున్నాయి.

సీఈసీ రాజీనామా డిమాండ్ మరింత ఉధృతం

అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడారు. వోట్ చోరీ అంశాన్ని రాష్ట్రపతి ఖండించలేదని రాహుల్ అన్నారు. అలాగే, దీనిపై సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసి మెమొరాండం సమర్పించాలని నిర్ణయించినట్లు రాహుల్ గాంధీ వివరించారు. అలాగే, సీఈసీపై చర్యలు తీసుకోకుండా చట్టం కల్పించిన రక్షణ హక్కును తీసేయాలని కూడా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అంటే.. సీఈసీగా పని చేసిన వారు వారిపై పదవీకాలంలో మోపిన అభియోగాలపై ఏ చర్యలు తీసుకోవడానికి వీలుండదు. ఈ కేసుల్లో వారిపై జీవితాంతం అరెస్టు కాకుండా చట్టం రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టాన్ని ఎత్తివేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వోట్ చోరీ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేస్తోందని రాహుల్ ఆరోపించారు.

రేడియల్ రోడ్ 2 టెండర్లలో కుంభకోణంపై సమాధానం చెప్పాలి

రేవంత్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్ : రేడియల్ రోడ్ 2 టెండర్లలో జరిగిన రూ. 3,296 కోట్ల కుంభకోణం పై సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అనేక ఆరోపణలకు తావిచ్చి వందల కోట్ల ప్రజల సొమ్ము వృథా చేస్తున్న ఈ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్ఆర్ 2 టెండర్లపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలని, ప్రతి అనర్హతకు నిర్దిష్ట కారణాలను పేర్కొంటూ సాంకేతిక మూల్యాంకన నివేదికను విడుదల చేయాలని సూచించారు. మూడు ప్యాకేజీల ఆర్థిక వివరాలను వెల్లడించాలని, అంచనా వ్యయాలు, తుది కేటాయింపు విలువలు, అర్హత సాధించిన ప్రతి బిడ్డర్ ఆర్థిక బిడ్ వివరాలను విడుదల చేయాలని కోరారు. రూ.600 కోట్ల ఆర్థిక నష్టం ఆరోపణపై సమగ్ర విచారణ జరపాలని, ధరల వ్యత్యాసాలు, బిడ్ల వివరాలు, తుది కేటాయింపులపై పూర్తిస్థాయి పరిశీలన జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. గత మూడేళ్లలోని భారీ కాంట్రాక్టులపై కాగ్ ప్రత్యేక ఆడిట్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ చేపట్టిన రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులపై ఆడిట్ జరిపించాలని డిమాండ్ చేశారు. టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలలని వెల్లడించారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతకు స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని ,సాంకేతిక అర్హతలపై నిర్ణయాలు తీసుకునే విధానం, బిడ్డర్లు వివరణ ఇచ్చేందుకు కల్పించే అవకాశం, సాంకేతిక ఫలితాలు ప్రకటించిన తర్వాత ఆర్థిక బిడ్లు తెరవడానికి అనుసరించే వ్యవధిపై స్పష్టమైన నిబంధనలు అమలు చేయాలని కేటీఆర్ సీఎంను డిమాండ్ చేశారు.

దేశ ప్రతిష్ఠను దిగజారుస్తున్న ప్రతిపక్షాలు

నిర్వహించడం తప్పుకాదని, అవి హింసాత్మకంగా మారకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఆ విజయాన్ని తమ ఘనతగా చెప్పుకోవడం, ఓడిపోతే ఈవీఎంలను నిందించడం, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ , ప్రధాన మంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సమంజసం కాదని హితవు పలికారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారంటూ వస్తున్న ఆరోపణలు కేవలం అపోహ మాత్రమేనన్నారు. ఏపీలో కొందరు ఎమ్మెల్యేలు తామే సర్వాధికారులమన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, అసెంబ్లీలో ప్రజలకు ఉపయోగపడే బిల్లుల ఆమోదానికి ఎమ్మెల్యేలు చొరవ చూపాలని సూచించారు. మోదీ, చంద్రబాబు జనంతో మమేకమవుతున్నారని ప్రశంసించారు. ప్రజాప్రయోజనాలు కాపాడినవారే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం..

ఓటమి భయంతోనే ఆందోళనలు

హైదరాబాద్ : ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతోందని, ఓటమి భయంతోనే వివిధ అంశాలపై ఆందోళనలు చేస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో ఉన్న అవకతవకలను సరిచేయడం, డూప్లికేట్ ఓట్లు, అనర్హమైన ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి అవసరమని కీర్తిరెడ్డి పేర్కొన్నారు. గతంలో ఓటర్ల జాబితాలో అక్రమాలున్నాయని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు వాటిని సరిచేసే ప్రక్రియను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. నిజమైన ఓటర్ల హక్కులను కాపాడటమే వాఖీ లక్ష్యమని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలగించబడిన ఓట్ల విషయంలో అభ్యంతరాలుంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలే తప్ప, రోడ్లపై ఆందోళనలు చేయడం సరికాదని హితవు పలికారు.

పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా?

రైతుల ఆవేదనను పట్టించుకోవాలి -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎస్సారెస్పీ కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలి

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి...

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకుల నిరసన, ముట్టడి



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : రైతులకు సాగునీరు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎలిగేడు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన, ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, సాగునీరు, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో నీరందక ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎందుకు ఏర్పడుతున్నాయని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా సమృద్ధిగా ఉందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. ఎలిగేడు ప్రాంతంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారని, అయితే తాము సబ్‌స్టేషన్ వద్ద నిరసన నిర్వహిస్తున్న సమయంలోనే రెండుసార్లు విద్యుత్ ట్రిప్ అయిందని తెలిపారు. తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో బోరు మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు పంటలకు నీరు అందించలేకపోతున్నారని అన్నారు. ఎస్సారెస్పీ కాల్వలకు నీరు విడుదల కాకపోవడంతో కాల్వలపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బోరు బావుల ద్వారా పంటలను కాపాడుకుందామంటే విద్యుత్ సమస్యలు వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులలోగా ఎస్సారెస్పీ కాల్వలకు సాగునీరు విడుదల చేయాలని, విద్యుత్ కోతలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు రైతులకు అదనపు భారంగా మారుతున్నాయని తెలిపారు. కాలిపోయిన మోటార్లు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. రైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వాలని, పంట బీమా, యూరియా సరఫరా, పంటల కొనుగోళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలతో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి తగిన పరిహారం అందించాలని కోరారు. జిల్లా యంత్రాంగం, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, రైతులకు కనీసం ఆరు గంటలపాటు కూడా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు అందించలేకపోతోందని ప్రశ్నించారు. సాగునీరు లేక బోర్లపై ఆధారపడుతున్న రైతులు విద్యుత్ కోతల కారణంగా వేల రూపాయలు ఖర్చు చేసి డీజిల్ జనరేటర్లతో మోటార్లు నడిపించుకోవాల్సి వస్తోందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, ప్రభుత్వం వెంటనే సాగునీరు, విద్యుత్ సరఫరాతో పాటు రైతు భరోసా నిధులను అందించాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

-పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాల్వలకు నీరు విడుదల చేయకపోవడం, బోరు మోటార్లకు నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో రైతులపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. రైతు భరోసా, ఎరువుల సరఫరా, పంటల కొనుగోళ్ల సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ కోతలను నిలిపివేసి రైతులను ఆదుకోవాలి

- మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్ మాట్లాడుతూ, రైతులకు సాగునీరు, విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. ఎస్సారెస్పీ కాల్వలకు వెంటనే నీరు విడుదల చేసి, విద్యుత్ కోతలను నిలిపివేయాలని, రైతు భరోసా నిధులు అందించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి--మోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ బాపయ్య, ఉపసర్పంచ్ రమేష్ రావు, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారాయణ, సాయినాథ్, సది, కార్తీక్, లేత్ కుమార్ తదితరులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపొద్దు

నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్

కరీంనగర్ టౌన్, అక్టోబర్10(ది క్రైమ్ న్యూస్) : ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమయంలో విద్యుత్ చార్జీల భారాన్ని మరింత పెంచడం ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ప్రజల నుంచి వివిధ రకాల పేర్లతో విద్యుత్ చార్జీలు వసూలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ట్రూ అప్ చార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో తీసుకునే నిర్ణయాలు సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉండాలని అన్నారు. ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని మోపే నిర్ణయాన్ని విరమించుకోకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని రాయి కంటి శ్రీనివాస్ హెచ్చరించారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి.

ధర్మపురి, అక్టోబర్ 10, (దిక్రైమ్ న్యూస్) : ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రం గోదావరి నది ప్రాంతంలో అమావాస్యను పురస్కరించుకొని అమావాస్య అన్నప్రసాద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి అమావాస్య రోజున మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకుంటున్న నిర్వాహకులను చైర్ పర్సన్ నాగలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిన్న శ్రీనివాస్, సాయిని శ్రీనివాస్, సేవ సమితి సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

మల్కారం క్వారీలో మునిగి విద్యార్థి మృతి

దమ్మాయిగూడకు చెందిన ప్రణవ్ సాయి దుర్మరణం

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్) : స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ విద్యార్థి నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన మల్కారం క్వారీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. దమ్మాయిగూడ సాయిప్రియ కాలనీకి చెందిన ముమ్మారెడ్డి హేమలత కుమారుడు ప్రణవ్ సాయి (17) చేర్యాలలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే కళాశాలకు వెళ్లిన ప్రణవ్ సాయి సాయంత్రం స్నేహితులతో కలిసి మల్కారం క్వారీకి వెళ్లాడు. అక్కడ వారంతా ఈత కొడుతుండగా ప్రణవ్ సాయి నీటిలో మునిగిపోయాడు. సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో ఈ విషయం తెలుసుకున్న అతని తల్లి హేమలతకు స్నేహితులు, పోలీసులు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఆమె వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. తన కుమారుడితో పాటు ఈతకు వెళ్లిన వైభవ్, భార్గవ్, శ్రీశాంత్‌రెడ్డి, డి. తారకరామ్, ఎం. రిషి వర్ధన్, మయాంక్ కుమార్‌లను విచారించగా, ఈత కొడుతున్న సమయంలో ప్రణవ్ సాయి నీటిలో మునిగిపోయినట్లు వారు తెలిపారు. పోలీసులు, సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి నీటిలో నుంచి ప్రణవ్ సాయి మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు గుర్తించారు. కుమారుడి మృతితో తల్లి హేమలత తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుషాయిగూడలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు

11 నుంచి 21 వరకు శరన్నవరాత్రోత్సవాలు

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్): కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు శరన్నవరాత్రోత్సవ సహిత శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 11న ఆదివారం ఉదయం 9 గంటలకు కలశస్థాపన, అభిషేకం, అలంకార కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 16న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనుండగా, రాత్రి 7 గంటలకు శేషవాహన సేవ జరగనుంది. 17న శనివారం ఉదయం 9 గంటలకు హనుమత్ సేవ, ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం, సరస్వతీ పూజ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 7 గంటలకు గరుడవాహన సేవ ఉంటుంది. 18న ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, సాయంత్రం 7 గంటలకు గజవాహన సేవ నిర్వహించనున్నారు. 19న సోమవారం సాయంత్రం 7 గంటలకు అశ్వవాహన సేవ జరగనుంది. 20న మంగళవారం మహాపూర్ణాహుతి, చక్రస్నానం, దసరా సందర్భంగా శమీపూజ నిర్వహించనున్నారు. 21న బుధవారం ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు జరగనున్నాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక అలంకారాలు చేయనున్నారు. 11న మహాలక్ష్మి, 12న ఆదిలక్ష్మి, 13న అలంకార వివరాలు, 14న ధాన్యలక్ష్మి, 15, 16 తేదీల్లో ధనలక్ష్మి, 17న విద్యాలక్ష్మి (సరస్వతి), 18న ధైర్యలక్ష్మి, 19న సంతానలక్ష్మి, 20న విజయలక్ష్మి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తులు సకుటుంబ సమేతంగా ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల యాదగిరి రెడ్డి, కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం కోరారు.

గ్యాస్ లారీ వెనుక టైరు కిందపడి యువకుడు మృతి

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్) : గ్యాస్ లారీ వెనుక టైరు కిందపడి ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం--రాంపల్లి చౌరస్తా వద్ద శనివారం ఉదయం చోటుచేసుకుంది. నాగారంలోని శివానందపురి కాలనీకి చెందిన బెన్నూరి అఖిల్ గౌడ్ (20) ఉదయం జిమ్ ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నాగారం నుంచి అహ్మద్‌గూడ వైపు వెళ్తున్న గ్యాస్ లారీ వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అఖిల్ లారీ వెనుక టైరు కిందపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అప్పటివరకు తమతో సంతోషంగా ఉన్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. వారి రోదనలు అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి ఆకస్మిక మృతితో నాగారం శివానందపురి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గాయత్రి సేవా సమితి 40వ నెల అన్నప్రసాద వితరణ

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో మహా ఆలయ అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం దాతల సహకారంతో నిరంతరాయంగా కొనసాగుతూ 40వ నెలలోకి అడుగుపెట్టింది. ఈ నెల అన్నప్రసాద వితరణకు రమేష్ కుమార్, పవన్ కుమార్, శితల్ కుమార్ సోని, స్వాతి-- గుండ విజయ్, మరో గుప్తా దాతలుగా ముందుకు వచ్చారు. గత 39 నెలలుగా దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాసనగొట్టు వినయ్ తెలిపారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు, ఉపాధ్యక్షుడు చిట్టిమల్ల రవిప్రసాద్, కోశాధికారి కటకం సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు బొల్లం ఆంజనేయులు, నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, ప్రజాసంబంధాల అధికారి ముస్త్యాల ప్రదీప్, గుండ నాగరాజు, సభ్యుడు కముటాల గురుచరణంలు పాల్గొన్నారు.

అన్నదాతలు ఆందోళన చెందవద్దు

సాగునీరు అందించి పంటలను ఆదుకుంటాం

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : అన్నదాతలు ఆందోళన చెందవద్దని సాగునీరు అందించి పంటలను కాపాడుతామని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలపై రైతులకు శుభవార్త అందించారు. ప్రస్తుత వర్షాకాలం పంటలకు గాను శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని శనివారం నిజామబాద్ జిల్లా పోచంపాడు వద్ద విడుదల చేయడం జరిగిందని, రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ నుండి డి- 86,డి- 83 మెయిన్ కెనాల్ ల ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటలకు సోమవారం వరకు శ్రీరామ్ సాగర్ నీరు అందుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఎలినోవ ప్రభావంతో సాగునీరు సమస్య ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో పంటలను ఎలాగైనా కాపాడాలనే దృఢ నిశ్చయంతో ప్రాజెక్టు ద్వారా నీటి విడుదలకు కృషి చేయడం జరిగిందని చెప్పారు. పంటలు చేతికి వచ్చేవరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పొదుపుగా సాగునీటిని వాడుకోవాలని కోరారు. నీటి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గార్లకు విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు.

టాటా మోటార్స్ సిబ్బందిపై కేసు నమోదు

- ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారని కాలనీ కార్యదర్శి ఇంటికి వెళ్లి బెదిరింపులు

- సీసీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సాయి నగర్ కాలనీ కుటుంబాలు

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్) : రహదారులపై వాహనాల నిలుపుదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో టాటా మోటార్స్ సిబ్బంది తమను భయభ్రాంతులకు గురిచేశారని సాయి నగర్ కాలనీ వాసులు ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీ కమిటీల సమాఖ్య (సీసీఎస్) ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు శుక్రవారం సాయంత్రం కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాయి. కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో టాటా మోటార్స్‌కు చెందిన వాహనాలను ప్రతిరోజూ రహదారులపై అడ్డగోలుగా నిలిపివేస్తుండటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన టాటా మోటార్స్‌కు చెందిన సుమారు 20 నుంచి 30 మంది సిబ్బంది శుక్రవారం కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసినట్లు కాలనీ వాసులు ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీసీఎస్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు సారా వినోద్ నేతృత్వంలో బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాయి. ఫిర్యాదు మేరకు టాటా మోటార్స్ సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. కాలనీలో రహదారులపై వాహనాల నిలుపుదల సమస్యను పరిష్కరించడంతోపాటు, తమకు న్యాయం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

సంపాదకీయం

అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్దానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్దంగానే ఉందని కూడా గుర్తించాలి.

ఖనిజ ఒప్పందం ఎవరికి లాభం?

ఉక్రెయిన్‌లోని అపారమైన, అరుదైన ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలనుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎట్టకేలకు పైచేయి సాధించారు. అపురూప ఖనిజాలపై చైనా ప్రాభవానికి బ్రేకు వేయాలని ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక, రక్షణ రంగాలకు అవసరమయ్యే కీలకమైన, అపురూప ఖనిజాల్లో ప్రపంచం మొత్తం మీద 90% వరకు చైనాయే ఉత్పత్తి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందంపై గత కొంతకాలంగా ట్రంప్ పట్టుదలగా ఉండడం గమనార్హం. ఖనిజ తవ్వకాలకు ఒప్పందం కుదిరితేనే రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తానని పట్టుబట్టి తన పంతం నెగ్గించుకున్నారు. ఇక ఏం చేయాలో దిక్కుతోచక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలవంచక తప్పలేదు. అయితే ఈ ఒప్పందం వల్ల రష్యా యుద్ధం ఆగిపోతుందా? ఖనిజాల తవ్వకాల నుంచి వచ్చిన నిధులు ఉక్రెయిన్ పునరాభివృద్ధికి ఉపయోగపడతాయా? ఆ మేరకు అమెరికా ప్రభుత్వం సహకరిస్తుందా? అన్న ప్రశ్నలకు ఇంకా సరైన సమాధానాలు లభించడం లేదు. ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇరుదేశాలు ప్రస్తుతం గోప్యంగానే ఉంచాయి. ఈ కొత్త ఒప్పందాన్ని 'యుఎస్ ఉక్రెయిన్ రీఇన్వెస్ట్‌మెంట్ ఫండ్' అని వ్యవహరిస్తున్నారు. ఖనిజ తవ్వకాలకు ఉక్రెయిన్ వీలు కల్పించినందున దానికి ప్రతిఫలంగా ఉక్రెయిన్ 'సంయుక్త పునర్నిర్మాణ పెట్టుబడి నిధిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిధికి ఉక్రెయిన్ అమెరికా చెరిసగం నిధులు సమకూర్చవలసి ఉంటుంది. ఈ ఒప్పందంలో ఏడు ముఖ్యమైన అంశాలు ఇమిడి ఉన్నాయి. ఖనిజ వనరుల కోసం ఉమ్మడిగా అన్వేషణ చేయడం, ఉక్రెయిన్ అభివృద్ధికి పెట్టుబడులు ముమ్మరంగా ప్రవహింప చేయడం, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడం, పాత అప్పుల గురించి అడగకపోవడం, రష్యా పట్ల ముఖ్యంగా పుతిన్ పట్ల అమెరికా కఠిన వైఖరిని అవలంబించడం, ఖనిజ వనరుల లబ్ధి అమెరికా పొందినా కానీ యాజమాన్యం మాత్రం ఉక్రెయిన్ కిందే ఉండాలనడం, యూరోపియన్ యూనియన్‌లో చేరాలన్న ఉక్రెయిన్ చిరకాల స్వప్నానికి ఆటంకం కలగకుండా చూడడం అనే సంక్లిష్ట అంశాలు ఉన్నాయి. మరి వీటిలో ఏయే అంశాలకు అమెరికా సహకరిస్తుందో లేక తిరస్కరిస్తుందో చూడాలి.ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల కఠిన వైఖరి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవలంబించ గలుగుతారా? అన్నది మీమాంసే. ఉక్రెయిన్‌కు 350 బిలియన్ డాలర్లు ఇచ్చామని, ఆ సొమ్ము తిరిగి ఇవ్వాలని ట్రంప్ గతంలో డిమాండ్ చేశారు. కొత్త ఒప్పందం ప్రకారం ఆ డబ్బును తిరిగి ఉక్రెయిన్ ఇవ్వాలిన అవసరం లేనట్టు స్పష్టమవుతోంది. ఇప్పుడు ఉక్రెయిన్‌కు తాము ఇప్పటిదాకా ఇచ్చిన దాని కన్నా అధికంగా తిరిగి పొందబోతున్నామని ట్రంప్ చెప్పడం గమనార్హం. ఈ ఒప్పందం వల్ల ఉక్రెయిన్‌కు రష్యా నుంచి కానీ మరే దేశం నుంచి యుద్ధాలు తలెత్తకుండా అమెరికా నుంచి పూర్తి భద్రత లభిస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎంతో ఆశిస్తున్నారు. కానీ ఇప్పుడు కుదిరిన ఒప్పందంలో భద్రతపై గ్యారంటీ మాత్రం ప్రస్తావించలేదు. మరి భద్రతపై గ్యారంటీ లేని ఈ ఒప్పందాన్ని ఉక్రెయిన్ పార్లమెంట్ ఆమోదిస్తుందా? అన్న అనుమానం కలుగుతోంది. వాస్తవానికి యుద్ధంలో ఉక్రెయిన్‌కు ఎన్నో చిక్కులు వచ్చి పడుతున్నాయి. ట్రంప్ వచ్చిన తరువాత ఏమాత్రం భరోసా లభించడంలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా మద్దతు లేకుంటే సైనికులకు ప్రమాదం తప్పదు. గట్టి భద్రత ఉక్రెయిన్‌కు కల్పిస్తామన్న గ్యారంటీకి ట్రంప్ ఇష్టపడడం లేదు. పరిమిత ప్రయోజనాలతో ఉక్రెయిన్ చివరకు ఈ ఒప్పందానికి ఒప్పుకోక తప్పలేదు. ప్రపంచం మొత్తం మీద ఉండే ఖనిజాల్లో 5% ఉక్రెయిన్‌లోనే ఉండగా, ఉక్రెయిన్ ఖనిజ లోహాల నిల్వల్లో 40% ప్రస్తుతం రష్యా నియంత్రణలోనే ఉన్నాయి. ఇవన్నీ వినియోగం కాలేదు. ప్రపంచం మొత్తం మీద ఉండే గ్రానైట్‌లో 20% ఉక్రెయిన్‌లోనే ఉంది. అలాగే ప్రపంచం మొత్తం మీద మాంగనీస్ ఉత్పత్తుల్లో ఎనిమిదో స్థానం, టిటానియం ఉత్పత్తిలో 11వ స్థానంలో ఉక్రెయిన్ ఉంది. అరుదైన ఖనిజాలు ఆరు క్షేత్రాల్లో ఉన్నాయని, నోవో పోల్టావ్ స్కే వద్ద గనుల అభివృద్ధికి 300 మిలియన్ డాలర్లు అవసరమవుతాయని జెలెన్‌స్కీ గతంలో వెల్లడించారు. కీలకమైన ఖనిజాలు వంద కన్నా ఎక్కువ నిల్వలు ఉన్నాయని, టిటానియమ్, లిథియమ్‌తోపాటు 19 మిలియన్ టన్నుల గ్రాఫైట్ నిల్వలు ఉన్నాయని ఉక్రెయిన్ చెబుతోంది. అయితే 350 బిలియన్ డాలర్ల విలువైన గనులు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగాల్లోనే ఉన్నాయని అంటోంది. కొన్ని సహజ వనరుల సమాచారం ప్రభుత్వ రహస్యంగా ఉంచడం సోవియెట్ తరం నాటి విధానంగా ఉంటోంది. గత ఏడాది సహజ వనరుల నుంచి 1.1 బిలియన్ డాలర్లనే రాయల్టీగా ఉక్రెయిన్ ప్రభుత్వం పొందగలిగింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగాల్లో ఖనిజాల తవ్వకం చేపట్టాలంటే ముందు ఆయా భూభాగాల పొరల్లో నిక్షిప్తమై ఉన్న మందుపాతరలను చాకచక్యంగా నిర్మూలించవలసి ఉంటుంది. ఈ మేరకు ఖనిజాల అన్వేషణ, సర్వే వంటి వాటికి చాలా వ్యయప్రయాసలు భరించక తప్పదు. అంతమొత్తం ఖర్చు చేయడానికి, రిస్కు తీసుకోవడానికి అమెరికా ఎంతవరకు సిద్ధమవుతుందో తెలీదు. ఇదిలా ఉండగా రష్యా యుద్ధం మరోవంక సుదీర్ఘకాలం కొనసాగుతుంటే ఉక్రెయిన్ గనుల తవ్వకం చేపట్టడం సంక్లిష్టమవుతుంది. ఉక్రెయిన్ పట్టణాలు, నగరాలు, ముఖ్యంగా ముందు వరుసలో ఉన్న ప్రాంతాలు విధ్వంసంలో ఉన్నాయి. వాణిజ్య కార్యకలాపాలు అమెరికా ప్రారంభించే ముందు ఉక్రెయిన్ మౌలిక సౌకర్యాలు చెప్పుకోతగినంతగా పునరుద్ధరణ కావలసి ఉంది.

మనసుకవి ఆచార్య ఆత్రేయ

నేడు జయంతి సందర్భంగా నివాళి

విజయవాడ,మే6(ఆర్ఎన్ఎ): ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలు వారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆ పాటలు ఆగినా అందులోని రాగాలకు అంతం లేదు.

అందాల పోటీలపై విమర్శలు

కొట్టి పారేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్ : హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు– కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

అగ్ని సూక్త మహిమ

త్రిపురా తాపిని ఉపనిషత్తు.'ఎవని నుంచి జ్ఞానం పుట్టునో, అలాంటి అగ్ని కోసం సోమాన్ని ఇస్తాము. మమ్మల్ని బాధింపదలచిన వారిని అగ్ని దహించుగాక' అని పై శ్లోక భావం. ఒకసారి రాఘవేంద్ర స్వామి శిష్యులతో సంచారం చేస్తూ ఒక పట్టణంలో ఒక న్యాయవాది ఇంట్లో బసచేశారు. మర్నాడు ఆ గృహస్తుని ఇంట్లో కులదేవతా సమారాధనం జరుగుతున్నది. పెద్ద ఎత్తున అన్న సంతర్పణం చేస్తున్నారు. కుల పురోహితుడికి అట్టహాసం ఎక్కువ. రాఘవేంద్ర స్వామి స్నానం చేసి, పూజ ముగించుకొని పారాయణం చేస్తూ ఉన్నాడు. ఇంటికి భిక్షకోసం వచ్చిన వైదికులను చూసి పురోహితుడు డాంబికాన్ని ప్రదర్శిస్తూ%ొ% ఒక్కొక్కరికీ ఒక్కో పని పురమాయిస్తున్నాడు. వచ్చిన వారికి గంధం తీయడానికి ఎవరూ కనిపించలేదు. పురోహితుడి దృష్టి రాఘవేంద్ర స్వామిపై పడింది. అందరిలాంటి అతిథే అనుకున్న ఆయన రాఘవేంద్ర స్వామితో 'అవిగో సానరాయి, గంధపు చెక్క! వందమందికి సరిపడేంత గంధం తీసిపెట్టు' అని ఆజ్ఞాపించి వెళ్లిపోయాడు. ముందురోజు నడక వల్ల బాగా అలసిపోయిన స్వామివారు మంత్రాలు పఠిస్తూనే గంధం తీయసాగారు! అంతమందికి గంధం తీయడం అంటే మాటలా! ఓపికగా గంధం తీసి, దానిని ఒక పాత్రలోకి చేర్చారు. ఇంతలో పురోహితుడు రానే వచ్చాడు. స్వామిని చూస్తూ 'ఇంతసేపా!' అని గద్దించాడు. గంధం పాత్రను పురోహితుడికి అందించాడు స్వామి. తీర్థ వినియోగం తర్వాత అందరికీ గంధం ఇచ్చారు. అంతా ఆనందంగా అలదుకున్నారు. అదేమోగానీ, గాలి సోకినంతనే వాళ్ల ఒళ్లంతా భగభగ మంటలెత్తాయి. అందరూ పురోహితుణ్ని దుయ్యబట్టారు. దానిని రాసుకోగానే అందరి తాపం శాంతించి చల్లబడ్డారు. ఆ గృహ యజమాని స్వామివారి మహిమను కొనియాడి కారణం అడిగాడు. అగ్నిసూక్తం పారాయణం చేస్తూ ఉంటే పురోహితుడు పరుష వాక్కులతో గంధం తీయమని పురమాయించడం వల్ల ఇలా జరిగిందని చెప్పారు స్వామి. అగ్నిదేవుని రక్షణలో ఉన్నవారి మనసు నొప్పించరాదని, అది అగ్నిదేవుడి ఆగ్రహానికి కారణం అవుతుందని ఈ దృష్టాంతం తెలియజేస్తున్నది.

ఆధ్యాత్మికం

పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన నాయకుడు కెసిఆర్

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 10 జిల్లాలను 33 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ అన్నారు.కొత్త జిల్లాల ఏర్పాటు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్, సాగునీరు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి భరోసా కల్పించారని అన్నారు. గురుకుల విద్యాసంస్థలు, మన ఊరు--మన బడి, మెడికల్ కళాశాలలు, మాతా శిశు సంరక్షణ కేంద్రాలు, పల్లె దవాఖానాలు, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు.ముఖ్యంగా పెద్దపల్లిని ప్రత్యేక జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం ఈ ప్రాంత చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. గతంలో జిల్లా కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వచ్చేదని, కొత్త జిల్లాల ఏర్పాటుతో కలెక్టరేట్‌తో పాటు జిల్లా స్థాయి కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు, గ్రామపంచాయతీల ఏర్పాటుతో పరిపాలన మరింత చేరువైందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, గ్రామపంచాయతీలకు నిధుల కొరతతో పాటు పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మికి తులం బంగారం, రైతుభరోసా, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టిన కేసీఆర్ – మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ గారి పరిపాలనా వికేంద్రీకరణ ఆలోచనలకు అనుగుణంగా కేసీఆర్ కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చారని అన్నారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, మంథని తదితర ప్రాంతాల ప్రజలు జిల్లా కార్యాలయాలకు వెళ్లేందుకు ఎంతో ఇబ్బంది పడేవారని, పెద్దపల్లి జిల్లా ఏర్పాటుతో ఆ సమస్యలు తగ్గాయని తెలిపారు. కలెక్టరేట్, జిల్లా స్థాయి కార్యాలయాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం వంటి సదుపాయాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరిందన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, ప్రస్తుతం ఎలిగేడు ప్రాంత రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, సూర శ్యామ్, సర్పంచులు భూమేష్, గొడుగుల సతీష్, బోయిని లావణ్య శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ దయాకర్, మండల నాయకులు సలేంద్ర రాములు, బాలసాని ఈశ్వర గౌడ్, గోపి, ములుగురు అంజయ్య, ప్రసడ్ల సంపత్, తీగల సదయ్య, కోయడ విక్రం గౌడ్, పట్టణ నాయకులు పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, కాశిపాక వాసు, పల్లె మధు, ఫహీం, ముఖీమ్, కిషోర్, వైద శీను, ఎడ్ల మల్లేశం, సిరవేణి లవన్ కుమార్, నుగిళ్ళ వీరేశం, నేత్తెట్ల సతీష్, జాపతి రాజు, ప్రేమ్ కుమార్, నేదునూరి రాజేష్, జక్కుల శ్రీకాంత్, బొడ్డుపల్లి రమేష్, కేశవ రెడ్డి, కుక్క మనోజ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు..

- సంప్రదాయ దుస్తుల్లో మహిళల సందడి..

బతుకమ్మ పాటలతో మార్మోగిన ప్రాంగణాలు

జమ్మికుంట అక్టోబర్ 10 (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు జమ్మికుంట పట్టణంలో ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేస్తున్నారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆటపాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. తెలంగాణ సంస్కృతి, ఐక్యత, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ పట్టణంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను కాపాడుతూ, భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేసేలా బతుకమ్మ వేడుకలు కొనసాగుతున్నాయి. మహిళల ఉత్సాహంతో జమ్మికుంట పట్టణంలో బతుకమ్మ సందడి నెలకొంది.

కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసుపై ఆరోపణలు

వాహనదారులతో దురుసు ప్రవర్తన..

ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్) : కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న యేసురత్నంపై వాహనదారులు, స్థానిక ప్రజల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహన తనిఖీల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నించిన వారితో దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కుషాయిగూడ, ఈసీఐఎల్ చౌరస్తా, రాధిక చౌరస్తా, కాప్రా ప్రాంతాల్లో ఉదయం వేళల్లో విధులు నిర్వహించే క్రమంలో యేసురత్నం వాహనదారులను ఆపి తనిఖీలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉద్యోగాలకు, అత్యవసర పనుల నిమిత్తం వెళ్లే సమయంలో బైకులను బలవంతంగా ఆపుతున్నారని, వాహనాల తాళం చెవులు తీసుకోవడంతోపాటు బైకులను పక్కకు లాగుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. వాహనాలను ఆపే విధానం, తనిఖీల తీరుపై ప్రశ్నించిన వారితో దురుసుగా మాట్లాడుతున్నారని, జరిమానాలు విధిస్తామని, వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. నిబంధనల గురించి అడిగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని, తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధోరణిలో సమాధానమిస్తున్నారని పేర్కొంటున్నారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని, వాహనదారుల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై తరచూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతున్నా సమస్య పరిష్కారంపై తగిన దృష్టి సారించడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుషాయిగూడ, ఈసీఐఎల్ చౌరస్తా, రాధిక చౌరస్తా ప్రాంతాల్లో వాహనాలు నిలిచిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన సిబ్బంది తనిఖీల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. వాహనాల పత్రాలు, ఇతర నిబంధనల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, జరిమానాల విషయంలోనూ పారదర్శకత పాటించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నప్పటికీ, ఈ ఆరోపణలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. యేసురత్నం వ్యవహారశైలిపై గతంలోనూ ఫిర్యాదులు చేసినా స్పందన లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ట్రాఫిక్ నిబంధనల అమలు పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా, చట్టప్రకారం తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. యేసురత్నంపై వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించాలని, తప్పు చేసినట్లు తేలితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ.

రామగిరి,అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్): –కమాన్ పూర్ మండలంలో గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి. తెలంగాణలోనే అతి పండుగలో ముఖ్యమైనది బతుకమ్మ వేడుకలు. ఈ వేడుకలుమండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్ది పల్లె, కిష్టం పల్లె రాజాపూర్ లింగాల గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆయా గ్రామాల్లోని చావళ్ల వద్ద బతుకమ్మలను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ యాసలో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. ఈ వేడుకల్లో ప్రస్తుత సర్పంచులు పల్లె మాధవి, బంగారు కళ్యాణి, పోల్ దాసరి వనిత, తో పాటు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మల అనంతరం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.

రాబోయే ఎన్నికలలో పెద్దపల్లిలో బిజెపిదే విజయం

బీజేపీ గెలవకపోతే గుండు కొట్టించుకుంటా

- జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధిస్తుందని, బిజెపి విజయం సాధించకపోతే గుండు కొట్టించుకుంటానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి సవాల్ విసిరారు. పెద్దపల్లి గడ్డపై కమలం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని సంజీవ రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా యువత బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పెద్దపల్లి, రామగుండం, కాజీపేట, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో పార్టీ సాధిస్తున్న విజయాలే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలకు, గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించినా, పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. బీఆర్ఎస్ వెలమల పార్టీగా, కాంగ్రెస్ రెడ్డిల పార్టీగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. బీసీలు, పేదలు, బడుగు బలహీన వర్గాలకు నిజమైన న్యాయం చేసే పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన, విధానాలు లేవని విమర్శించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బీజేపీ నేతలు ఖండించారు. మృతుల పేర్లతో కొనసాగుతున్న ఓట్లు, నకిలీ ఓట్లను తొలగించే చర్యలను కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనను రాజకీయ వివాదాలకు వేదికగా మార్చడం సరికాదని వ్యాఖ్యానించారు. సమావేశంలో భాగంగా బీజేపీ ఎస్టీ మోర్చా పెద్దపల్లి జిల్లా కమిటీ నూతన పదాధికారులను జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రామ్ జా ప్రకటించారు. గిరిజనుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా జి. సురేష్ నాయక్, లింగం నాయక్, విజయ; ప్రధాన కార్యదర్శులుగా జి. రమేష్, బలవంత్ అనిల్ నాయక్; కార్యదర్శులుగా ఎస్లావత్ శ్రీనివాస్, రాజేష్ రాథోడ్, సమయ్యలను నియమించారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్లుగా ఎస్లావత్ సతీష్, నేనావత్ అరుణ్ కుమార్; టూర్ అండ్ మానిటరింగ్ కన్వీనర్‌గా లావుడ్యా రాజేష్; మన్ కీ బాత్ కన్వీనర్‌గా అజ్మీరా కిరణ్‌ను నియమించి నియామక పత్రాలు అందజేశారు. నూతన పదాధికారులు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని నాయకత్వం సూచించింది. ఎస్టీ మోర్చాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ ముఖ్య నాయకులు, యువమోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో ఘనంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభం

చికితను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకెళ్లాలి: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యువత ప్రోత్సాహార్థం టోర్నమెంట్లు: కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్

పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి నుండి బరిలో 10 క్రికెట్ జట్లు

సుల్తానాబాద్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్): సుల్తానాబాద్ ప్రాంతం క్రీడారంగానికి పుట్టినిల్లని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సామాజిక సేవకులు, ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల (సీజన్-2) ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం టాస్ వేసి క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి, అనేక ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, రెండు గోల్డ్ మెడల్స్ (బంగారు పతకాలు) సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిన క్రీడాకారిణి చికితను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు క్రికెట్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు, కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు యువతను ప్రోత్సహించేందుకు ఈ సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10 జట్లు నమోదు చేసుకుని పాల్గొంటున్నాయని వివరించారు. క్రీడాకారులకు మైదానంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే విజయ రమణారావుతో పాటు విచ్చేసిన ప్రజాప్రతినిధులందరినీ సాయికిరణ్ యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ క్రీడా మహోత్సవంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, సింగిలివిండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు ఉన్నారు. వారితో పాటు ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, కాట్నాపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు తొర్రి కొండ ప్రభాకర్, సిద్ద తిరుపతి, చింతల రాజు, గాదాసు మంజుల రవీందర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి రక్తదానం..

మానవత్వానికి ప్రతీకగా యువసేన సభ్యులు

37వసారి రక్తదానం చేసిన కొత్తపల్లి సతీష్.. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కొమ్ము శ్రీనివాస్

రామగిరి, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్):– ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలనే సేవాభావంతో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు ముందుకు వచ్చారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు బాధితులకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో స్పందించి రక్తదానం చేశారు.కమాన్‌పూర్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన మాటేటి మల్లమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆమెకు ఓ పాజిటివ్ (ఓం) రక్తం అవసరమైంది. కుటుంబ సభ్యులు యువసేనను సంప్రదించడంతో ఛత్రపతి శివాజీ యువసేన ఉపాధ్యక్షుడు, సిద్ధిపల్లి ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ఇది ఆయనకు 37వ రక్తదానం కావడం విశేషం.అదేవిధంగా, రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన కాటరాపు రవికి అత్యవసరంగా ఏ పాజిటివ్ (ఏం) రక్తం అవసరం కావడంతో ఛత్రపతి శివాజీ యువసేన మాజీ ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ స్పందించి రక్తదానం చేశారు.సకాలంలో స్పందించి రక్తదానం చేసిన సతీష్, శ్రీనివాస్‌లకు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్‌తో పాటు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని యువసేన సభ్యులు పిలుపునిచ్చారు.

అనారోగ్యంతో మరణించిన రూపా సాయిదుర్గ కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ చేసిన సిపిఐ నేతలు

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 10: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం (మొండి కట్ట) సత్యనారాయణపురం గ్రామానికి చెందిన. శెట్టి జీవరాజు, రోజా దంపతుల కుమార్తె. రూప సాయి దుర్గ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఇంటివద్ద చనిపోయింది. శనివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లిన సిపిఐ నేతలు 50 కేజీల బియ్యం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామ్రేడ్ నిమ్మల రాంబాబు ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యుడు కామ్రేడ్ అల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షుడు కామ్రేడ్ కొంగర అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కామ్రేడ్ వేములపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ మండల నాయకుడు కామ్రేడ్ చిల్లా కృష్ణ. సత్యనారాయణపురం సేల్స్ మెన్ దేవి, ప్రజాసంఘాల నాయకులు నిమ్మల మోహన్ రెడ్డి, సంపంగి నవీన్, బాదే చెన్నయ్య, ఓర్సు సారయ్య, విజయ్ కుమార్, వేముల నరేష్, అల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ శాఖ జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రత్యేక తనిఖీలు

__18 కిలోల ఎండు గంజాయి పట్టివేత

రూ9 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో 18 కిలోల ఎండు గంజాయి పట్టివేతరూ.9 లక్షల విలువైన గంజాయి స్వాధీనం మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ శాఖ జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 18 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని, అక్రమంగా గంజాయి తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.దసరా పండుగ నేపథ్యంలో అక్రమ మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా, తనిఖీలు చేపట్టారు. నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో కానిస్టేబుళ్లు అమృత్ రెడ్డి, శిరీష, రాజు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) సిబ్బంది సహకరించారు. తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా కనిపించి అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 18 కిలోల ఎండు గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిని అశోక్ (26)గా గుర్తించామని, అతను మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినికి చెందిన వ్యక్తి అని అధికారులు వెల్లడించారు. ఒడిశాలోని టిట్లాగఢ్ ప్రాంతం నుంచి నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని తీసుకొని సోలాపూర్‌కు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు.అక్రమ మాదకద్రవ్యాలపై సమాచారం అందించండి దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా నాటుసారా తయారీ, విక్రయాలు, గంజాయి రవాణా, ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, కోరారు.సమాచారం అందించేందుకు టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523 కు కాల్ చేయవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమ కార్యకలాపాలపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పండుగ సమయంలో అక్రమ మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బాన్సువాడ డి.ఎస్.పి బి. విట్టల్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోనీ బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ బి. విట్టల్ రెడ్డి. అధ్యక్షతన దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాన్సువాడ రూరల్ సర్కిల్ సీఐ తిరుపయ్య, ఎస్ఐలు టి. వెంకటరావు, పి. శిరీషతో పాటు వివిధ దుర్గామాత మండపాల నిర్వాహకులు సుమారు 60 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ. మాట్లాడుతూ, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, డీజేలు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగించకూడదని, నిమజ్జన ఊరేగింపులను నిర్ణీత మార్గాల్లో నిర్వహిస్తూ, వదంతులను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. డీజే నిషేధ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని బాన్సువాడ పోలీసులు కోరారు.

కోతలు లేని కరెంటు ఇవ్వాలి.. పంటలను కాపాడాలి.

ఓదెలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో బైక్ ర్యాలీ.

బ్‌స్టేషన్ ఎదుట ధర్నా.. విద్యుత్ అధికారులకు వినతిపత్రం.

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు కోతలు లేకుండా సరఫరా చేసి, చేతికొచ్చే దశలో ఉన్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిరసనకు దిగారు. విద్యుత్ కోతలతో వ్యవసాయానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఓదెల నుంచి సబ్‌స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై ధర్నా చేపట్టి విద్యుత్ సరఫరా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కోతలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల పంటలకు నీరు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సబ్‌స్టేషన్‌కు వెళ్లిన నాయకులు, రైతులు ఏఈ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇకనైనా విద్యుత్ కోతలను నివారించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతం మొగిలి, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుద్ధ కుమారస్వామి, బోడకుంట నరేష్, టెంపుల్ డైరెక్టర్ చింతం వెంకటస్వామి, విలేజ్ ప్రెసిడెంట్ పోలోజు రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు, రైతు కోఆర్డినేటర్ బోడకుంట మహేందర్, శ్యామ్, శ్రావణ్, రవి, రామచంద్రం, కందుల సత్తయ్య, రాకేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లుగా వాసవి మిత్రమండలి అన్నప్రసాద సేవలు

- ఆరుగురు పేద వృద్ధులకు నెలవారీ పింఛన్లు..

ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున పంపిణీ

మేడ్చల్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్): పేదలకు అన్నదానం చేయడంతో పాటు వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా వాసవి మిత్రమండలి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రతి అమావాస్య రోజున ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డులో గత తొమ్మిదేళ్లుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం అమావాస్యను పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆరుగురు పేద వృద్ధులకు నెలవారీ పింఛన్లను అందజేశారు. మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి, పడకంటి కమలమ్మ, మాదికుంట్ల రాంప్రసాద్ గుప్త, తణుకునూరి జగ్గయ్య గుప్తలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.6 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రతి నెలా అమావాస్య రోజున అన్నప్రసాద వితరణ చేపడుతూ, పేద వృద్ధులకు పింఛన్లు అందించడం ద్వారా వారి అవసరాలకు కొంతమేర అండగా నిలుస్తున్నట్లు మండలి సభ్యులు తెలిపారు. తొమ్మిదేళ్లుగా నిరంతరాయంగా సేవా కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకుంటున్నామని పేర్కొన్నారు. అన్నదానం, పేదలకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు అవసరంలో ఉన్నవారికి తోడ్పాటునందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్రమండలి అధ్యక్షుడు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిని తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్త, నంగునూరి అశోక్ గుప్త, ఏచూరి నాగేశ్వర్ గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్త, చందా సంతోష్ గుప్త, కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ కుమార్ గుప్త, ఉప్పల ఆంజనేయులు గుప్త, రాయికంటి వేణు గుప్త, సభ్యులు ఉప్పల శ్రీనివాసులు గుప్త, పెద్ది శ్రీనివాస్ గుప్త, పువ్వాడ రామారావు గుప్త, రవ్వ ఈశ్వర్ రావు గుప్త, పెద్ది నవీన్ గుప్త, రాయికంటి ముత్యాలు గుప్త, దారం అనిల్ గుప్త, గజ్జల రమేష్ గుప్త, బెలిదే భగవాన్ గుప్త, దిడిగం కైలాసం గుప్త, కూరపాటి పవన్ కుమార్ గుప్త, కందిబడ్డ సతీష్ గుప్త, పడకంటి శివ గుప్త, దాచా ప్రసాద్ గుప్త, యెనిశెట్టి సుదర్శన్ గుప్త, రామలింగం గుప్త తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సబ్‌స్టేషన్ ముట్టడిలో ఉండగానే రెండుసార్లు పవర్ కట్ - అధికారుల తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం

కనీసం 6 గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదు - డీజిల్ జనరేటర్లతో రైతుల తిప్పలు: కోరుకంటి చందర్

ఎస్సారెస్పీ కాల్వలకు వారం రోజుల్లోగా సాగునీరు విడుదల చేయాలి: బీఆర్ఎస్ నేతల అల్టిమేటం

ఎలిగేడు సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన, ముట్టడి

సుల్తానాబాద్, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్) : రైతులకు సాగునీరు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎలిగేడు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ నిరసన, ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, సాగునీరు అందక, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో నీరందక ఎండిపోతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు అందించలేకపోతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, నిరసన నిర్వహిస్తున్న సమయంలోనే రెండుసార్లు విద్యుత్ ట్రిప్ అవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్యుత్ అంతరాయాల వల్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, వాటిని వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, ప్రభుత్వం వెంటనే సాగునీరు, విద్యుత్ సరఫరాతో పాటు రైతు భరోసా నిధులను, పంట నష్టపరిహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, రైతులకు కనీసం ఆరు గంటలపాటు కూడా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని తీవ్రంగా విమర్శించారు. సాగునీరు లేక బోర్లపై ఆధారపడుతున్న రైతులు ఈ అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా వేల రూపాయలు ఖర్చు చేసి, డీజిల్ జనరేటర్లతో బోరు మోటార్లు నడిపించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా ఎస్సారెస్పీ కాల్వలకు సాగునీరు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డాక్టర్ దాసరి మమతా రెడ్డి , రఘువీర్ సింగ్ మాట్లాడుతూ, కాల్వలకు నీరు విడుదల చేయకపోవడం, బోరు మోటార్లకు నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో రైతులపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. రైతు భరోసా, ఎరువుల సరఫరా, పంటల కొనుగోళ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ నిరసన, ముట్టడి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి--మోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ బాపయ్య, ఉపసర్పంచ్ రమేష్ రావు, పార్టీ ముఖ్య నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారాయణ, సాయినాథ్, సది, కార్తీక్, టేత్ కుమార్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో సబ్‌స్టేషన్ పరిసరాలను హోరెత్తించారు.

ప్రకృతి ఆరాధనకు ప్రతీక బతుకమ్మ: ఐపీఎస్ ఛైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 10(ది క్రైమ్ న్యూస్) : ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు ప్రతీక అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఛైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో ఉన్న ప్రత్యేకతను చాటుతుందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకొని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.

ధర్మపురి, అక్టోబర్ 10, (ది క్రైమ్ న్యూస్) : ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ మరియు గోదావరి పుష్కరాల స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో మేళతాలాలతో స్వాగతం పలికిన పిదప అర్చకులు ఆశీర్వచనం అందించి తదుపరి దేవస్థానం పక్షాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది.తదనంతరం గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ఇరిగేషన్ శాఖ మరియు దేవాదాయ శాఖ అధికారులతొ సమావేశం నిర్వహించిన తదుపరి దేవస్థానం లోపలగల శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి దేవస్థానమును మరియు గోదావరి వద్దగల ఘాట్లను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలను చేపట్టాలి

ఆర్జి- త్రీ, ఏపీఏ ఏరియాలో పర్యటించిన ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ

రామగిరి, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్):- సింగరేణి రామగుండం- త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో శనివారం పశ్చిమ బెంగాల్ చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ పర్యటించారు.ముందుగా జీఎం కార్యాలయం నందు రామగుండం- త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.తదుపరి జీఎం కార్యాలయం నందు మొక్కను నాటారు.ఈ సమావేశంలో రామగుండం కోల్ మైన్ కు సంబంధించి, పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు.అనంతరం రామగుండం కోల్ మైన్ క్లోజర్ యాక్టివిటీస్ క్రింద ఉన్న ఓసిపి-వన్ , ఓసిపి-టూ ఉపరితల గనుల తో పాటు ఏ ఎల్ పి, జిడికే 10 ఇంక్లైన్, వకీల్ పల్లి గనులను సందర్శించి నాటిన మొక్కలను, గనుల ఆవరణలో పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరంగా ఉపరితల గనులలో, గనుల ఆవరణలో చేపడుతున్న పనులు బాగున్నాయని, ముమ్ముందు ఇలాగే కొనసాగించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, పర్యావరణ అధికారులు కిషన్, ప్రశాంత్ జీవన్, కార్పొరేట్ పర్యావరణ విభాగం అధికారులు రవీంద్రనాథ్, తిరుపతి, శంకర్ తోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజు.. మందు, విందు, డీజే చిందులా?

ప్రజాప్రతినిధుల తీరిలా .. కనీస విలువలకు తిలోదకాలా?

ఉదయం నివాళులు- రాత్రి చిందులు!

జయంతి నాటి బాగోతం ఆలస్యంగా వెలుగులోకి!

ఆదర్శంగా నిలవాల్సిన వారే ఇలా వ్యవహరిస్తే.. విలువలకు విలువేది?

ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం....

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి.. దేశమంతా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ, ఆయన బోధించిన సత్యం, అహింస, నైతిక విలువలను గుర్తుచేసుకునే రోజు. అలాంటి పవిత్రమైన రోజున ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఎలా వ్యవహరించాలి? సమాజానికి ఆదర్శంగా నిలవాలా? లేక కనీస విలువలను కూడా పక్కనపెట్టి వ్యవహరించాలా? పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓమారుమూల మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా చోటుచేసుకున్నట్లు ప్రచారంలో ఉన్న ఓ వ్యవహారం ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలనే లేవనెత్తుతోంది. అక్టోబర్ 2న కొందరు ప్రజాప్రతినిధులు మందు, విందు, డీజే పాటలతో వేడుకల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొనసాగినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జాతీయ నాయకుడి జయంతి రోజునే ఇలాంటి వ్యవహారం చోటుచేసుకుందనే ప్రచారం స్థానికంగా చర్చకు దారితీస్తోంది.

గాంధీజీ జీవితం ఒక వ్యక్తి చరిత్ర మాత్రమే కాదు.. నైతిక విలువలకు, క్రమశిక్షణకు, సామాజిక బాధ్యతకు ప్రతీక. ఆయన జయంతి సందర్భంగా నివాళు లర్పించడం, సభల్లో ప్రసంగాలు చేయడం, చిత్రపటాలకు పూలమాలలు వేయడం సాధారణంగా కనిపించే దృశ్యాలు. కానీ ఆ మహనీయుడి ఆశయాలను గౌరవించడం అంటే కేవలం పూలమాలలు వేయడమేనా? ఆచరణలోనూ కనీస విలువలను పాటించాల్సిన బాధ్యత లేదా?

ప్రజాప్రతినిధులుగా గుర్తింపు పొందినవారు ప్రతి సందర్భంలోనూ ప్రజల దృష్టిలో ఉంటారు. వారి మాటలు, చేతలు సమాజానికి ఒక సందేశాన్ని ఇస్తాయి. అలాంటప్పుడు జాతిపిత జయంతి రోజునే మందు, విందు, డీజే హంగామా జరిగినట్లు ఆరోపణలు వినిపించడం అనేక సందేహాలకు తావిస్తోంది. వేడుకల్లో పాల్గొనడం వ్యక్తిగత అంశమే కావచ్చు. కానీ ఆ రోజు ప్రాధాన్యతను, ప్రజాప్రతినిధులుగా తమకున్న సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం లేదా అన్నదే ఇక్కడ ప్రధాన ప్రశ్న.

పదవులు అలంకారానికా.. బాధ్యతల కోసమా?

ఆ మండలంలోని ఒక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో సహా మరి కొందరు ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొన్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజలకు విలువలు చెప్పేవారే వాటిని పాటించకపోతే, యువతకు ఏ సందేశం వెళ్తుంది? జాతీయ పండుగలు, మహనీయుల జయంతులు కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కావాలా? వారి ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులకు లేదా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం ఒక సంప్రదాయం. కానీ ఆ నివాళులకు అర్థం రావాలంటే ఆయన బోధించిన విలువల పట్ల గౌరవం కూడా ఉండాలి. ఒకవైపు మహాత్ముడిని స్మరించుకుంటూ, మరోవైపు అదే రోజున వివాదాస్పదంగా మారే కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటే.. ప్రజల్లో సందేహాలు తలెత్తడం సహజం. ఇక్కడ ప్రశ్న ఎవరి వ్యక్తిగత జీవితాన్ని నియంత్రించాలన్నది కాదు. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు తమ హోదాకు, సందర్భానికి తగిన బాధ్యతను గుర్తిస్తున్నారా? లేదా అన్నదే. గాంధీజీ ఆశయాల గురించి మాట్లాడటం ఎంత సులభమో.. వాటికి గౌరవం ఇచ్చేలా ప్రవర్తించడం అంతే అవసరం.

అక్టోబర్ 2న రాత్రి జరిగినట్లు ప్రచారంలో ఉన్న ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ఇప్పుడు చర్చగా మారింది. గాంధీ జయంతి రోజున చోటుచేసుకున్నట్లు ప్రచారంలో ఉన్న ఈ వ్యవహారం లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సినవారు కనీస విలువలను విస్మరిస్తే, సమాజానికి వారు ఇచ్చే సందేశం ఏమిటి? గాంధీజీకి పూలమాలలు వేయడం ఒక కార్యక్రమం కావచ్చు. కానీ ఆయన ఆశయాలకు గౌరవం ఇవ్వడం మాత్రం బాధ్యత. నివాళులు అర్పించే చేతులే.. ఆచరణలో విలువలకు తిలోదకాలిస్తే, ఆ నివాళులకు అర్థమేమిటి?

ఢిల్లీ జంతర్ మంతర్ పై ఉక్కుపాదం మోపడం నియంతృత్వం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 10: రాజ్యాంగ వ్యతిరేకంగా ఓటర్ జాబితాల నుండి సర్ ప్రక్రియ ముసుగులో దేశంలో 13కోట్ల యువత ఓట్లను అ ప్రజాస్వామికంగా తొలగించడం దేశంలో నియంతృత్వ పాలన కొనసాగడానికి నిదర్శనమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య విమర్శించారు. ఢిల్లీలో తలపెట్టిన నిరసన ఉద్యమాన్ని జరగకుండా ఉద్యమ కారులను అడ్డుకుంటూ నిషేధాజ్ఞలు విధించడాన్ని నిరసిస్తూ, సిపిఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో గట్టయ్య సెంటర్ లో నరేంద్ర మోడీ, ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ల దిష్టిబొమ్మను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారు, ఎక్కువ చోట్ల ఓటు ఉన్న వారిని తొలగించడం పేరుతో నిజమైన యువత ఓ ట్లను కుట్ర పూరితంగా, ప్రభుత్వాలను ప్రశ్నించే యువత, ఉద్యమకారులు, ప్రతిపక్షాలు, మైనారిటీలు, దళితులు తదితరుల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమేనని విమర్శించారు. సర్ ప్రక్రియనే ఒక దుర్మార్గమైన ప్రజా వ్యతిరేకమైన ప్రక్రియని, బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం దేశంలో మనువాద ప్రభుత్వాలను సుస్థిరపరచుకోవటానికి పథకం ప్రకారము, ఓట్ల సవరణ పేరుతో నిజమైన,అర్హులైన ఓటర్లను జాబితాల నుండి తొలగించే దుర్మార్గ చర్యలకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ ఉద్యమిస్తున్న వారి మీద తీవ్రమైన నిర్బంధకాండను, అందులో భాగంగా అరెస్టులు భాష్ప వాయుగోళాలు పేల్చడం,లాఠీచార్జీలు చేయడం,హింసాత్మక చర్యలకు పాల్పడడం,పారా మిలిటరీ బలగాలను, పోలీసులను,ఇతర సరిహద్దు భద్రత దళాలను35వేల మందిని ఢిల్లీ నగరం అంతా నింపి భయభ్రాంతులకు గురి చేయటం, ప్రజాస్వామ్యం కూని చేయబడిందని ఆయన విమర్శించారు. దేశం నలుమూలల నుండి ఢిల్లీ నగరానికి వస్తున్న రైళ్లను, ఢిల్లీలోని మెట్రో స్టేషన్ లను, విమాన సర్వీసులను బస్సు లను బంద్ బందు చేయించడం పరిపాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, జిరామయ్య, ఆవుల అశోక్, పార్టీ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి డిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కె పృథ్వీ, జిల్లా అధ్యక్షులు టీ లక్ష్మణ్, టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్, పార్టీ నగర కార్యదర్శి పి శోభ, నాయకులు అజాద్, జె భరత్, కంకణాల శ్రీను, కె లక్ష్మి, సత్తార్, టీ లక్ష్మణ్, టీ మురళి, నిర్మల, పి వెంకట్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ తరగతులు

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 10: సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ తరగతులు అక్టోబర్ 11,12,13తేదీలలో సత్తుపల్లిలో(బత్తుల వెంకటేశ్వరరావు నగర్)నిర్వహిస్తున్నామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన ఆదివారం "తత్వశాస్త్రం" అంశాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సాయంత్రం "వర్గం- కులం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, 12వ తేదీన సోమవారం "జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు" అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే సూర్యం, సాయంత్రం "సరుకు- శ్రమ -ఆదనపు విలువ" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ, 13వ తేదీ మంగళవారం "పార్టీ కార్యక్రమం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేష్, సాయంత్రం "పార్టీ నిర్మాణం- పని విధానం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమ బోధిస్తారనీ వారు తెలిపారు. నేడున్న రాజకీయ, ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టు విప్లవోద్య మాలలో పనిచేస్తున్న కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అధ్యయనం, ఆచరణ అత్యంత అవసరమని, అందుకోసం కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డివిజన్ కమిటీ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

కరెంట్ కోతలపై బీఆర్ఎస్ కరెంట్ షాక్!

24 గంటల విద్యుత్ హామీ ఏమైంది?

ఎలిగేడులో విద్యుత్ కార్యాలయ ముట్టడి.

ప్రభుత్వ తీరుపై గులాబీ దండు గర్జన.

విద్యుత్ సరఫరాపై ప్రభుత్వ హామీలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో నిరసన ముట్టడి కార్యక్రమంతో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డి పాల్గొని విద్యుత్ కోతల సమస్యపై నిరసన గళం వినిపించారు. హామీలు ఘనం.. సరఫరాలో కోతలా?అంటూ అధికారులను నిలదీశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యుత్ సరఫరా విషయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి విద్యుత్తే ఆధారం కాగా, కోతలు, అంతరాయాలు రైతుల సాగు పనులకు ఆటంకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాటల్లో నిరంతర విద్యుత్ సరఫరా చెబుతూ, ఆచరణలో కోతలు ఎదురవుతుంటే రైతులు ఎలా సాగు చేయాలని ప్రశ్నించారు. కరెంట్ కోతలకు సమాధానం చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు పరిష్కారం చూపకుండా హామీలతో కాలం వెళ్లదీయడం సరికాదని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిరసన సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ బాపయ్య, ఉపసర్పంచ్ రమేష్ రావు, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారాయణ, సాయినాథ్, సది, కార్తీక్, టేత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే

- ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం.

ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 10: ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికల.రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బుర్ర.మనోజ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక ఆర్‌డబి గెస్ట్ హౌస్ ముందు జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి లోబడి స్వతంత్ర సంస్థగా ఉండాల్సిన ఎన్నికల సంఘంనీ బీజేపీ మోడీ ప్రభుత్వం వారి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, ఎన్నికల అధికారి జ్ఞేనేష్ కుమార్ నీ అడుపెట్టుకొని ఓట్ చోరికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. దేశంలో దాదాపు 30 రాష్ట్రలలో 13 కోట్లకు పైగా ఓట్లను తొలగించి, పౌరుల ప్రాథమిక హక్కుపై బీజేపీ మోడీ ప్రభుత్వం దాడి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దొంగ ఓటర్ల తొలగింపు పేరుతో రాజ్యాంగాన్ని చేతులోకి తీసుకొని ఉన్న ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ,ఓట్ చోరికి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞేనేష్ కుమార్ నీ తొలగించాల్సిందే అన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మేకల.పవన్, బొప్పి.ఉమా, చీర.కృష్ణ ప్రసాద్, నరేష్, ఉమేష్, సురేష్, లోకేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బండలగూడ మార్క్స్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందాలని సూచించారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నీరు విడుదల

-రామగిరి మండలం తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

రామగిరి, అక్టోబర్ 10(ది క్రైమ్ న్యూస్):- ప్రస్తుత వర్షాకాల పంటలకు సాగునీరు అందించేందుకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి శనివారం నీటిని విడుదల చేసినట్లు రామగిరి మండలం తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ నుంచి డి-86, డి-83 మెయిన్ కెనాల్స్ ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటలకు సోమవారం వరకు శ్రీరామ్ సాగర్ నీరు నీరందుతుందన్నారు.ఎలినో ప్రభావంతో సాగునీటి సమస్య ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో పంటలను ఎలాగైనా కాపాడాలనే దృఢ నిశ్చయంతో ప్రాజెక్టు ద్వారా నీటి విడుదలకు కృషి చేసినట్లు చెప్పారు. పంటలు చేతికి వచ్చేవరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి విడుదలకు సహకరించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రామగిరి మండల ప్రజా పరిషత్ తాజా మాజీ అధ్యక్షురాలు అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ సాయిరాం నగర్ అభివృద్ధికి ప్రాధాన్యం..

సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్ హామీ

క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : డివిజన్ పరిధిలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో శనివారం కలిశారు. కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను గుర్తించి విడతలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వినతులతో పాటు తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవతో డివిజన్‌లో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. శ్రీ సాయిరాం నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనే తన ప్రధాన లక్ష్యమని, చిన్న సమస్య అయినా తన దృష్టికి వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, పనుల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శ్రీకాంత్ తెలిపారు.

విశ్వజి



ప్రతీరోజూ 7గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవటం వలన ఏం జరుగుతుంది?

నిద్ర... మానవ జీవితంలో అతి ముఖ్యమైన భాగం. ప్రతిరోజు ఎనిమిది గంటలు నిద్ర లేకపోతే మనిషి ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతిరోజు అవసరమైనంత నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చాలామంది అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండి ఎప్పుడో పడుకుంటారు. వారు కనీసం 7గంటల పాటు కూడా నిద్రపోరు. అయితే దాని ప్రభావం వారి శరీరం పైన పడుతుందనే విషయాన్ని వారు గమనించరు. కానీ ఇది నిజం. 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే జరిగేదిదే ప్రతిరోజు ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోయిన వారిలో రకరకాల సమస్యలు వస్తాయి. శారీరక, మానసిక సమస్యలతో వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో కూడా సమయం దొరకడం లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే అతనికి అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు దానం, కడియంకు బిగ్ షాక్ ఇచ్చిన రేవంత్ రెడ్డి తక్కువ సమయం నిద్రపోతే ఆరోగ్యానికి హాని ఏడు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే అది మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం 7 గంటల సమయం కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తి వేగంగా బరువు పెరుగుతారు. నిద్ర చక్రంలో ఆటంకాలు ఏర్పడతాయి. ఇవి మానసిక రుగ్మతలకు కూడా కారణమవుతాయి. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల వారిలో ఒత్తిడి, టెన్షన్ పెరుగుతుంది. డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. సరిపోను నిద్రపోతే శరీరం రిపేర్ 7 గంటలకంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు ఉదయం తాజా అనుభూతిని చెందరు. శరీరంలో అలసట అలాగే ఉంటుంది. రాత్రి సమయంలో నిద్ర పోయినప్పుడు మన శరీరంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు రిపేర్ చేయబడతాయి. సరిగ్గా నిద్రపోని వారిలో శరీరం రిపేర్ కాదు. ఫలితంగా అనారోగ్యం వస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పోవు. నిద్రలేమితో వచ్చే రోగాలివే శరీరంలో విషపదార్థాలు చేరడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతోపాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఫలితంగా ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఉరుకుల పరుగుల జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈరోజు ఏడు నుంచి ఎనిమిది గంటలసేపు కచ్చితంగా నిద్ర పోవాలి.

వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు, వీటితో కూడా బెనిఫిట్స్!

వర్షాకాలంలో సీజనల్ డిసీజెస్ దాడి చేస్తాయి. వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే రోగాల నుండి కాపాడుకోవడానికి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడం చాలా అవసరం. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మన ఇమ్యూనిటీని ఏ విధంగా పెంచుకోవాలి? ఈ సీజన్లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసే ఆహారాలు ఏమిటి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. వర్షాకాలంలో ఇమ్యూనిటీ కోసం ఆహారాలు వర్షాకాలం తరచుగా అనేక ఆరోగ్య సమస్యలను తీసుకువస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాల పైన దృష్టి సారించడం చాలా అవసరం. విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం శరీరాన్ని అనేక రోగాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఈ సమయంలో మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. వర్షాకాలంలో విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. విటమిన్ %జ% దాని రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. నారింజలు, బత్తాయి మరియు నిమ్మ వంటి సిట్రస్ పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు. ఇవి మీ రోజువారీ ఆహారంలో చేర్చడం సాధారణ జలుబు మరియు ఫ్లూ నుండి మీ శరీరాన్ని కాపాడుతుంది. ఆకుకూరలు, కూరగాయలను ఎంచుకోండి.. పాలకూర, బచ్చలి కూర మరియు పచ్చి అరటికాయలు వంటి ఆకు కూరగాయలు ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి విటమిన్లు %ూ, జ%, మరియు %ఖ% ను అందిస్తాయి. ఇవి బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి కీలకంగా పనిచేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో ఈ కూరగాయలను చేర్చడం మన ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. తగినంత నీరు త్రాగండి.. సరైన హైడ్రేషన్ మంచి ఆరోగ్యాన్ని నిర్వహించడానికి కీలకం. తగినంత నీరు త్రాగడం శరీరం నుండి విషాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. తగినంత నీటితో పాటు, హెర్బల్ టీలు మరియు సూప్‌లు వర్షాకాలంలో కూడా ప్రయోజనకరంగా ఉంటాయి, వేడి మరియు హైడ్రేషన్‌ను అందిస్తాయి. అల్లం మరియు వెల్లుల్లిని చేర్చండి.. అల్లం మరియు వెల్లుల్లి సహజ యాంటీ–ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిని సులభంగా ఆహారంలో చేర్చుకుంటే మంచిది. అల్లం వెల్లుల్లి రుచిని మాత్రమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. ప్రొబయోటిక్స్‌ను తీసుకోండి... ప్రొబయోటిక్స్ గట్ ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, ఇది రోగనిరోధక శక్తి పెంచడానికి దోహదం చేస్తుంది. పెరుగు ప్రొబయోటిక్స్ యొక్క గొప్ప వనరు. దీన్ని మీ ఆహారంలో చేర్చడం జీర్ణశక్తికి మరియు రోగనిరోధక శక్తి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జంక్ ఫుడ్‌ను నివారించండి... ప్రాసెస్ చేసిన ఆహారాలు కాలక్రమేణా రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. వర్షాకాలంలో జంక్ ఫుడ్ తీసుకోవడం పరిమితం చేయడం మంచిది. బదులుగా, అవసరమైన పోషకాలను అందించే సంపూర్ణ ఆహారంపై దృష్టి పెట్టండి.

'సామాన్య శాస్త్రానికి' తను ఒక మారుపేరు!

సైన్స్‌ను సామాన్యుల దగ్గరికి తీసుకుపోవడానికి 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి ఫాల్కి. 'సైంటిఫిక్ స్టోరీ టెల్లర్'గా దేశవిదేశాల్లో పేరు తెచ్చుకున్న జాహ్నవి సైన్స్‌కు సంబంధించిన డాక్యుమెంటరీలు తీసింది. పుస్తకాలు రాసింది. 'అడగడం' 'తెలుసుకోవడం' అనే ప్రక్రియ జాహ్నవికి ఎంతో ఇష్టమైనది. ఆమెకు బాగా నచ్చే మాట.. రైట్ క్వశ్చన్. రిసెర్చ్ వర్క్ నుంచి కెరీర్‌కు సంబంధించి డైరెక్షన్‌ను మార్చుకోవడం వరకు 'రైట్ క్వశ్చన్' అనేది ఆమెకు ఎంతో ఉపయోగపడింది. అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరకు తీసుకెళ్లింది. అక్కడ భారతదేశ శాస్త్ర సాంకేతిక చరిత్రను అధ్యయనం చేసింది. ఆ చరిత్రపై బాగా ఇష్టాన్ని పెంచుకుంది. తాను తెలుసుకున్న విషయాలను, తన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవడానికి వివిధ మాధ్యమాలను ఎంచుకుంది. 'బాంబే యూనివర్శిటీ'లో సివిక్స్ అండ్ పాలిటిక్స్ చదువుకున్న జాహ్నవి 'జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'లో సైన్స్ అండ్ టెక్నాలజీ హిస్టరీలో డాక్టరేట్ చేసింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం ద్వారా సామాజిక కోణంలో సైన్స్‌ను అర్థం చేసుకుంది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే 'సైన్స్ అనేది ఒంటరి కాదు' సైన్స్‌ను ప్రభావితం చేసే అంశాలు సమాజంలో ఎన్నో ఉంటాయి. ఆ అంశాలకు సైన్స్‌కు మధ్య ఉండే అంతః సంబంధాన్ని లోతుగా అధ్యయనం చేసింది. 'ఆటోమిక్ స్టేట్ బిగ్ సైన్స్ ఇన్ ట్వంటీయత్ సెంచరీ ఇండియా సైన్స్' పుస్తకం జాహ్నవికి ఎంతో పేరు తెచ్చింది. 'కీ కాన్సెప్ట్స్ ఇన్ మోడ్రన్ ఇండియన్ స్టడీస్'కు కో%--%ఎడిటర్‌గా వ్యవహరించింది. 'సైక్లోట్రాన్' పేరుతో సైన్స్ డాక్యుమెంటరీ తీసింది. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కథలు చెప్పడం తనకు ఇష్టమైన పని. 'మెనూ గురించి తెలుసుకోవాలంటే మనం మొదట ఉండాల్సింది టేబుల్ దగ్గర' అంటున్న జాహ్నవి 'సైన్స్' అనే మెనూ గురించి తెలుసుకోవడానికి 'సైన్స్ గ్యాలరీ' అనే టేబుల్ దగ్గరికి ప్రజలను తీసుకువస్తుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ ఫ్యాకల్టీగా పనిచేసిన జాహ్నవి 2018లో 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ఫౌండింగ్ మెంబర్‌గా నియమితురాలైంది. ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచానికి కాస్త దూరంగా.. సృజనాత్మకంగా ఆలోచించేలా, ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'మ్యూజియం' వాతావరణం ఆమెకు కొత్త కాదు. 'సైన్స్ మ్యూజియం లండన్' ఎక్స్‌టర్నల్ క్యురేటర్‌గా పనిచేసి ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది. 'మా టార్గెట్ ఆడియెన్స్ పదిహేనేళ్ల పైబడిన వారు అయినప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లపై కూడా దృష్టి సారిస్తాం. అంతరిక్షానికి సంబంధించి సమకాలీన, భవిష్యత్ విషయాలపై దృష్టి పెట్టేలా గ్యాలరీ తోడ్పడుతుంది' అంటుంది జాహ్నవి. శాస్త్రీయ విషయాలతో యువత మమేకం కావడానికి డిజిటల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'బ్రేకింగ్ ది వాల్స్ బిట్వీన్ సైన్స్ అండ్ కల్చర్' శీర్షికతో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ గ్యాలరీకి కూడా మంచి స్పందన వచ్చింది. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ జాహ్నవిని హ్యూమానిటీస్ విభాగంలో 'ఇన్ఫోసిస్ ప్రైజ్'తో సత్కరించింది. సైన్స్‌ను జాహ్నవి అర్థం చేసుకున్న కోణాన్ని, చేపడుతున్న కార్యక్రమాలను ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ప్రశంసించింది.

రోగనిరోధక శక్తి మరియు జీర్ణక్రియ కోసం లవంగం నీటి ఆరోగ్య ప్రయోజనాలను అన్వేషించండి

ప్రతీ ఇంటా లవంగాలు తప్పని సరిగా ఉంటాయి. వంట ఇంటి మసాలా దినుసుల్లో వినియోగించే ఈ లవంగాలు ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం లవంగాలు అద్భుతమైన ఔషధం. లవంగాలు నేరుగా తీసుకోవటం లేదా ఘాటు ఎక్కువగా ఉంటే నీటిలో వేసుకొని తాగటం వలన మంచి ప్రయోజనాలు ఉంటాయి. పలు రోగాలను నయం చేసే గుణం లవంగాలకు ఉంది. ఆరోగ్య పరంగా లవంగాల ద్వారా వచ్చే ప్రయోనాల గురించి ఆయుర్వే వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నిత్యం లవంగాల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఆహారాన్ని జీర్ణాశయం సులభంగా జీర్ణం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జీర్ణాశయ గోడలను సంర క్షిస్తుంది. దీంతో అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. లవంగాలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల లవంగాల నీళ్లను తాగితే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్ గుణాలు సైతం ఉంటాయి. లవంగాలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. %ూశ్రీంశీ =ఘుః% రోజూ చపాతీ తింటే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే.. జాగ్రత్త మరి..!! లవంగాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యం గా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అధ్యయనాల ప్రకారం లవంగాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. లవంగాల్లో నైజెరిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు లవంగాల నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. సీజనల్ గా వచ్చే రోగాల నుంచి బయట పడవచ్చని సూ చిస్తున్నారు. ఇలా.. లవంగాల నీళ్ల ను తీసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు.

వేగంగా బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఈ అలవాట్లను పాటించండి!!

ప్రస్తుతం సమాజంలో చాలామంది ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన సమస్య ఊబకాయం. విపరీతంగా బరువు పెరిగి, బరువు తగ్గక ఇబ్బందులు పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. బరువు తగ్గడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా మారడంతో చాలామంది నిరుత్సాహానికి గురవుతున్నారు. అయితే బరువు తగ్గాలి అనుకునే వారు రోజువారీ సరైన దినచర్యను పాటించాలని ఫిట్నెస్ నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు కొన్ని అలవాట్లను తప్పనిసరిగా అలవర్చుకోవాలని, ఉదయాన్నే లేవగానే ఈ అలవాట్లను పాటించటం వల్ల వేగంగా బరువు తగ్గడం సాధ్యమవుతుందని చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచిన వెంటనే పళ్ళు తోముకోకుండానే ఒక గ్లాసు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. పరగడుపున ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. యోగా కారణంగా మానసిక ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా, బరువు కూడా బాగా తగ్గుతుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే మార్నింగ్ వాకింగ్ చేయడం అలవాటు చేసుకున్న వారు బరువు బాగా తగ్గడానికి అవకాశం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం నడవడం వల్ల శరీరంలో కేలరీలు ఖర్చవుతాయి. దీంతోపాటు సంతోషకర హార్మోన్ల ఉత్పత్తి జరుగుతుంది. ఇది మీ బరువు తగ్గడంతో పాటు, ఆరోగ్యంగా ఉంచేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి. దీంతో ఊబకాయం సమస్య నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంది. అంతేకాదు ఉదయం పూట ఆరోగ్యకరమైన ఆహారాన్ని అల్పాహారంగా తీసుకోవాలి. నూనెలో ముంచి తీసిన పదార్థాలకు స్వస్తి పలకండి. బరువును నియంత్రణలో ఉంచే, పోషకాలు సమృద్ధిగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మంచి ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మిమ్మల్ని బరువు తగ్గేలా చేస్తాయి. ఇక ఈ అలవాట్లను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే వేగంగా బరువు తగ్గవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

ఆలోచించి సినిమా చేస్తా

నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇబ్బంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్‌గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోందని.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది. ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆతృతతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టె-న్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.

ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.



కృత్రిమ మేథతో చక్రి స్వర రూపకల్పన

మాస్ జాతరలో స్పెషల్ అట్రాక్షన్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది.

తల్లీ తరయులుగా

విజయశాంతి, కళ్యాణ్ రామ్

విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056